విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 05, అక్టోబర్ 2024

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, మొక్కజొన్నకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిసోమన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.రంగ నాయుడు మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వం కొను గోలు చేయాలని సీపీఐ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యం లో నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లె, కోవెలకుంట్ల, మహానంది మండలంలో రైతులతో ముఖాముఖి పర్యటన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో రైతులు 20 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట వేయడం జరిగిందని, మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల అధికశాతం మొక్కజొన్న పంట చేతికి రాక రైతులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో మధ్య దళారులు రైతులను మోసగిస్తున్నారని, క్వింటాలు రూ.2,300లకు కొంటున్నారని, వేసిన పంటకు తగిన గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని తెలిపారు. మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.3,300 గిట్టుబాటు ధర కల్పించి, మార్క్ ఫెడ్ ద్వారా నగదు చెల్లించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్‌కు రైతుల బాధలు తెలిపేందుకు జిల్లాలో మొక్కజొన్న రైతులను కలిసి వారి ఆవేదనను తెలిపేందుకు జిల్లా పర్యటన జరుపుకొని మొక్కజొన్న రైతులతో కలిసి ఈ నెల 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామన్నారు. ఇందు కోసం జిల్లా పార్టీ నాయకత్వం రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని, రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ నెల 5న ఉదయం 11 గంటలకు గడివేముల, 12 గంటలకు మిదుతూరు, 1 గంటకు నందికొట్కూరు, 3 గంటలకు పాముల పాడు, 4 గంటలకు ఆత్మకూరుకు చేరుకుంటారని, 6వ తేదీ 10 గంటలకు మహానంది, 11 గంటలకు సిరివెళ్ల, 12 గంటలకు రుద్రవరం, 1 గంటకు చాగల మర్రి, 2 గంటలకు దొర్నిపాడు, 3 గంటలకు ఉయ్యాలవాడ, 4 గంటలకు సంజామల, 5 గంటలకు కోవెలకుంట్లకు చేరుకుంటారని, రైతులందరూ కార్యక్రమాలలో పాల్గొని తమ బాధలను, ఆవేదనను తెలపవలసిందిగా వారు కోరారు.

స్వర్ణాంధ్ర 2047 జిల్లా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: స్వర్ణాంధ్ర ఏ2047 ప్రణాళికలో భాగంగా రాబోయే 23 ఏళ్లల్లో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా ప్రణాళిక రచన సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో స్వర్ణాంధ్ర 2047 జిల్లా దార్శనిక పత్ర ప్రణాళికపై అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రంగాల స్టేక్ హెూల్డర్స్‌లతో జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ పద్మజ, సిపిఓ వేణుగోపాల్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రణాళిక నిమిత్తం జిల్లాస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్న నేపథ్యంలో ప్రజలు, అన్ని సెక్టార్ల స్టేట్ హెూల్డర్స్ భాగస్వాములై తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించి మండల స్థాయి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 60 వేల మందికి పైగా క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా తమ యొక్క అభిప్రాయాలు పొందుపరిచారన్నారు. జిల్లాలో 6 ప్రముఖ సిమెంట్ పరిశ్రమలున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సమీక్షలో దాదాపు 35 మంది వ్యక్తులు తమ విలువైన సూచనలు, సలహాలు వెల్లుబుచ్చారని అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రాబోయే 23 సంవత్సరాలలో నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించుకోవడానికి సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఎంపీడీవోగా పి.దశరథ రామయ్య..

విశాలాంధ్ర - మిదుతూరు: మండల కేంద్రమైన మిదుతూరు ఎంపీడీవోగా పి.దశరథ రామయ్య శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తున్న జి. నాగ శేషాచల రెడ్డి కల్లూరు మండలానికి బదిలీ అయ్యారు. దశరథ రామయ్య గతంలో నందవరం మండలంలో పని చేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు.

మండల అభివృద్ధి అధికారిగా భాగ్యలక్ష్మి..

విశాలాంధ్ర -రుద్రవరం: మండల అభివృద్ధి అధికారిగా భాగ్యలక్ష్మి శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. రుద్రవరంలో మండల ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ రెడ్డి బదిలీ కావడంతో ఉన్నతాధికారులు భాగ్యలక్ష్మిని ఎంపీడీవోగా నియమించారు.

పరిపాలన అధికారిగా శుక్రవారం సుబ్రమణ్యం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి బదిలీ కావడంతో ఆమె స్థానంలో కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యాన్ని ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీ చేశారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వరప్రసాద్..

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల ఎంపీడీవోగా కె.వరప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కోవెలకుంట్ల పనిచేసే ఎంపీడీవో సయ్యద్ ఉన్నీసా కడప జిల్లా జమ్మలమడుగు బదిలీ చేశారు. పోరుమామిళ్లలో పనిచేసే ఎంపీడీవో కె.వంప్రసాద్ కోవెలకుంట్లకు బదిలీ చేశారు.

పీఆర్ ఏఈగా వెంకటయ్య..

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండల పరిషత్ పంచాయతీరాజ్ ఏఈగా వెంకటయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఈ రామకృష్ణారెడ్డి నంద్యాలకు బదిలీ కావడంతో ఉన్నతాధికారులు ఆయన స్థానంలో బండి ఆత్మకూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న వెంకటయ్యను ఉయ్యాలవాడకు నియమించారు. మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలకు బాధ్యతలు స్వీకరించారు.

ఎంపీడీఓగా సి.శివ మల్లేశ్వరప్ప..

విశాలాంధ్ర -శిరివెళ్ల : శిరివెళ్ల ఎంపీడీవోగా సి.శివ మల్లేశ్వరప్ప శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన కేవీ సుబ్రహ్మణ్యం ఆత్మకూరుకు మండలానికి బదిలీ అయ్యారు. సి.శివ మల్లేశ్వరప్ప గతంలో శిరివెళ్ల మండలంలో ఈఓపీఆర్డీగా విధులు నిర్వహించారు. పదోన్నతిపై ఇతర ప్రాంతాలకు ఎంపీడీవోగా బదిలీ అయ్యి తిరిగి శిరివెళ్ల ఎంపీడీవోగా రావడం జరిగింది.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో..

విశాలాంధ్ర-అవుకు: మండల ఎంపీడీవోగా సి.వెంగన్న శుక్ర వారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా బేతంచెర్ల మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంగన్నను అవుకు ఎంపీడీవోగా, అవుకు మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్ రెడ్డిని డోన్ ఎంపీడీవోగా అధికారులు బదిలీ చేశారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపిడీవో..

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మంజులవాణి శుక్రవారం బాధ్యతలు చేబట్టారు. జూపాడుబంగ్లా ఎంపిడీఓగా పని చేస్తూ, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా ఆమె చాగలమర్రికి బదిలీపై వచ్చారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఏఓ రాజేంద్ర ప్రసాద్, ఈఓపీఆర్డీ తాహీర్‌హుసేన్, ఏపీఓ నిర్మల పాల్గొన్నారు.

ఈవోపీఆర్డీగా ప్రకాష్ నాయుడు..

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల ఈవోపీఆర్డీగా ప్రకాష్ నాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఈవోపీఆర్డీ రాధికా రెడ్డి సంజామల మండలానికి బదిలీ కాగా, పత్తికొండలో పనిచేసే ప్రకాష్ నాయుడు కోవెలకుంటకు బదిలీ చేశారు.

ఎంపీడీవోగా గోపికృష్ణ..

విశాలాంధ్ర -జూపాడు బంగ్లా: మండల ఎంపీడీవోగా శుక్రవారం గోపికృష్ణ బాధ్యతలు స్వీకరించారు. పాములపాడు మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇన్చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వ హిస్తున్న నూర్జహాన్, గోపికృష్ణకు ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

మసీదుపై పిడుగుపాటు..

విశాలాంధ్ర-అవుకు: పట్టణ ఈబీసీ కాలనీలోని మసీదుపై పిడుగు పడిన సంఘటన రాత్రి చోటుచేసుకుంది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో భారీ శబ్దాలతో కూడిన ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి ఈబీసీ కాలనీలో గల మసీదుపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో మసీదు గోపురం పైభాగం ధ్వంసమైంది. ఈ ఘట నలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

బాలికల హక్కులను రక్షించడం మన విధి..

విశాలాంధ్ర-పాణ్యం : బాలికల హక్కులు రక్షించడం ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి విధి అని కర్నూలు జిల్లా కోర్టు న్యాయవాది హేమలత లింగారెడ్డి అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో బాలికల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు దేశానికి కుటుంబానికి వెలుగులు పంచే జ్యోతులన్నారు. వారి హక్కులు కాపాడడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, డీన్ డాక్టర్ రామిరెడ్డి, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ హరిత, అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

చెత్త సేకరణ వాహనం ప్రారంభం..

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్: మండలంలోని బాపనంతాపురం గ్రామ పంచాయతీకి నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర రెడ్డి సహకారంతో చెత్త సేకరణ వాహనాన్ని మరమ్మత్తులు చేయించి నేడు ప్రారంభించిన మండల అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దరగయ్య, లాయర్ వెంకటేశ్వర్లు, శంకర్, బాబు రావు, చిన్న కొటయ్య, డీలర్ ప్రసాద్, ఆచారి తదితర నాయకులు ప్రారంభించారు.

మొదటిసారిగా ప్రవహించిన వంకలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని నాలుగు గ్రామాలలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. నాలుగు నెలలుగా మోస్తారు వర్షాలతో సరిపెడుతున్న గ్రామాల్లో ఈ ఏడాదిలో మొదటిసారిగా వంకలు, వాగులు పొంగి ప్రవహించాయి. మదనంతపురం,చింతలాయపల్లి, అబ్దుల్లాపురం, అంకిరెడ్డిపల్లి గ్రామాల మధ్య భారీ వర్షం కురిసింది. ఆయా గ్రామాల పరిధిలో సరైన వర్షాలు పడకపోవడంతో చాలా వ్యవసాయ బోర్లు ఎండిపోవడంతో పాటు సాగుచేసిన పంటల పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో భారీ వర్షం కురవడంతో వంకలు వాగులు పొంగి ప్రవహించి సిలార్ చెరువులోకి నీరు చేరింది. నాలుగు గ్రామాల పరిధిలో భారీ వర్షం కురవడంతో పాటు మిగిలిన గ్రామాలలో మోస్తరు వర్షం కురిసింది.

ముఖాముఖి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, మొక్కజొన్నకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూకార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్నలు హాజరు అవుతారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

స్పందించిన విద్యుత్ అధికారులు

విశాలాంధ్ర - డోన్ రూరల్: గత బుధవారం విశాలాంధ్ర దిన పత్రిక ఈ పేపర్ నందు విద్యుత్ అధికారుల మాయా జాలం అనే శీర్షికతో ప్రచురింప బడిన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు. సచివాలయం, హెల్త్ క్లినిక్‌లకు ఎస్సీ, ఎస్టీ పేర్లతో కేటాయించిన విద్యుత్ మీటర్లు తొలగించారు. ఈ ఘటన ఎవరి ప్రోద్భలంతో చేశారో విచారణ చేపట్టారు.

వృత్తిపరమైన శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ఎంఈవో అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిపరమైన శిక్షణా కార్యక్రమం 12రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. సూపర్ మార్కెట్, ఎలక్ట్రిక్స్, మీసేవా నిర్వాహకులతో ఒప్పించి అక్కడ శిక్షణలు ఇచ్చి తరువాత విద్యార్థులకు సర్టిఫికేటు అందజేయడం జరుగుతుందని వివరించారు. ప్రధానోపాధ్యాయులు కోటయ్య, పీడీ దాదాపీర్, శిక్షకులు మధురిమ, బాలయ్య పాల్గొన్నారు.

పంట కొయ్యలను కాల్చొద్దు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని గుంతకందాల, అబ్దుల్లాపురం గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న, మినుము పంటలను ఏవో పవన్ కుమార్ పరిశీలించారు. రైతులు పంట కోత అనం తరం పొలంలో పంట కొయ్యలను కాల్చరాదని, కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం, భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర - నంద్యాల : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సమస్యలను నిర్భయంగా తెలియజేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

అంధులను అందరూ గౌరవించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: తమ తల్లిదండ్రుల బీసీ గుర్రెడ్డి, లక్ష్మమ్మ ఆశీస్సు లతోనే సేవా కార్య క్రమా లు చేస్తున్నామని బన గానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం 2009 నుంచి సొంత డబ్బులతో అంధులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి బిసి రాజారెడ్డి శ్రీకారం చుట్టారు. ఒక్కొక్కరికి రూ.500 చొప్పున 165 మందికి ప్రతి నెల ఒకటో తేదీనే పంపిణీ చేస్తున్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమం నేటితో 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా శుక్రవారం బీసీ గుర్రెడ్డి కాలనీలోని అంధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పుట్టుకతోనే అంధత్వం ఉన్నా అధైర్య పడకుండా ఎంతో ఉన్నత శిఖరాలకు చేరిన బొల్లా శ్రీకాంత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం బీసీ రాజారెడ్డి అంధులకు పింఛన్ డబ్బులు అందజేశారు. అనంతరం అంధులకు, వారితో పాటు వచ్చిన సహాయకులకు బీసీ రాజారెడ్డి భోజనం వసతి ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో బొబ్బల మహేశ్వర్ రెడ్డి, బలరామయ్య పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణకు పాటు పడాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని డి.వనిపెంట ఫారెస్ట్ సెక్షన్ అధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముత్యాలపాడు ఎస్‌పీజీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ప్రజలకు అటవీ శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల నుండి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ఎస్‌వో మాట్లాడుతూ అక్టోబరు మొదటి వారంలో దేశమంతటా వన్యప్రాణుల సంరక్షణ ప్రపంచ వారోత్సవాలు చేసుకోవడం ఆనవాయితీ అని ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు జంతువుల సంరక్షణ గురించి అవగాహన కల్పి స్తామన్నారు. అడవిలోని విలువైన సంపదను నాశనం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎస్బీవోలు మదన్ మోహన్, జంగం సుభాష్, ప్రొటెక్షన్ వాచర్ నరసింహా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాభారతి ఆధ్వర్యంలో ఉచిత ఫుట్ బాల్ క్యాంపు

విశాలాంధ్ర - నంద్యాల : క్రీడాభారతి ఆధ్వర్యంలో ఉచిత ఫుట్ బాల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు క్రీడాభారతి నంద్యాల అధ్యక్షులు సుధాకర్ తెలిపారు. 9 నుండి 15 ఏళ్లలోపు వయసున్న బాలురకు ఉచిత ఫుట్ బాల్ క్యాంపును బాలాజీ కాంప్లెక్స్‌లోని శాంతినికేతన్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కోచింగ్ క్యాంప్ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రీడాభారతి రాయలసీమ జోన్ అధ్యక్షులు జి. రామకృష్ణారెడ్డి, శాంతినికేతన్ స్కూల్ కరెస్పాండెంట్, క్రీడాభారతి నంద్యాల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణవాసులందరూ ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకుని రాబోయే రోజులలో పిల్లలు గొప్ప స్థాయిలో రాణించడానికి ఈ శిక్షణ ఉపయోగపడాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆటలో మంచి ప్రావిణ్యాన్ని సంపాదించి రాబోయే రోజుల్లో ఫుట్ బాల్ ఆటను నంద్యాల నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు.

బ్రహ్మచారిని అలంకారంలో భ్రమరాంబదేవి

విశాలాంధ్ర - శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రం గా విరాజిల్లుతున్న శ్రీశైలం మహా క్షేత్రంలో దసరా మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ భ్రమరాంబ దేవి అమ్మ వారు బ్రహ్మచారిని అలంకారంలో స్వామి అమ్మవారు మయూర వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అనంతరం సాయం కాలం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేయించి అలంకరణ పూజలు అనంతరం స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు. ఈ గ్రామోత్సవం శ్రీశైల పురవీధుల్లో ఎంతో వైభవంగా ముందుకు సాగింది.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో బైనేని పార్వతిని అతి దారుణంగా హత్య చేసిన భర్త రామ్మోహన్‌ను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ నెల 3న తెల్లవారు జామున నిద్రిస్తున్న పార్వతిని భర్త రామ్మోహన్ హత్య చేసి పారి పోయాడు. సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు రామ్మోహన్‌ను శుక్రవారం అంకిరెడ్డిపల్లి గ్రామం వద్ద అరెస్ట్ చేశారు. నిందితుని బనగానపల్లి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ ఆదేశించినట్లు సీఐ తెలిపారు.

మహాలక్ష్మి దేవి అలంకారంలో వాసవి మాత

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వాసవి మాత శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం పురోహితులు దర్భాకుల రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి హెూమాన్ని నిర్వహించారు. సాయంకాలము సన్నిధి సుధాకర్ ధర్మపత్ని సుబ్బరత్నమ్మ, మల్లెల ప్రభాకర్ గుప్తా ధర్మపత్ని సరోజమ్మ పూజ ఉభయదారులుగా మహాలక్ష్మి దేవి అలంకారంలో ఉన్న వాసవి మాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తాల్లేపల్లి నాగేంద్ర కుమార్, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి, తల్లం సుబ్బా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామికి వెండి కిరీటం విరాళం

విశాలాంధ్ర - శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలోని శ్రీ వీర భద్ర స్వామి వారికి శ్రీశైలానికి చెందిన సిహెచ్ పుల్లయ్య 800 గ్రాముల వెండి కిరీటం 200 గ్రాముల వెండి పళ్ళాన్ని బహు మతిగా అందించారు. ఈ విరా ళాన్ని ఆలయ అధికారులు స్వీక రించి విరాళానికి సంబంధించిన రసీదు తో పాటు స్వామి అమ్మ వార్ల లడ్డు ప్రసాదాలు ఇచ్చి దాతను ప్రోత్సహించారు.

వృత్తి విద్య పట్ల ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర- అవుకు: వృత్తి విద్యా కోర్సుల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని జిల్లా గర్లకేర్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగ సువర్చల అన్నారు. శుక్రవారం ఆమె పది రోజుల వృత్తి విద్యా శిక్షణలో ఉన్న విద్యార్థుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆదర్శ పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ వారు ప్రవేశపెట్టిన ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ కొరకు ఎలక్ట్రానిక్ సంస్థలకు చెందిన 33/11 కెవి సబ్ స్టేషన్ నందు ఐటీఐ కళాశాలలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమీమ, ఉపాధ్యాయులు నరేంద్ర, హుస్సేన్ వలి, మధు మనోహర్, సునీల్ పాల్గొన్నారు.

తప్పనిసరిగా చట్టాలపై అవగాహన ఉండాలి : సీనియర్ జడ్జీ

విశాలాంధ్ర -రుద్రవరం : నేటి సమాజంలో మహిళలు తప్పనిసరిగా చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి శైలజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఐదో అదనపు జడ్జి మురళీకృష్ణ ఆదేశాల మేరకు విధాన్ సే సమాధాన్ మహిళ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జడ్జి శైలజ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో తేజస్విరి, రిసోర్స్ పర్సన్ రమాదేవి, న్యాయవాది విజయ్ న్యాయవాది రమాదేవిలు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం సూచించిన కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే, మహిళలకు రక్షణ కల్పిస్తూ సమస్యను పరిష్కరించడం జరుగుతుంద న్నారు. మహిళలు వారి జీవన శైలి ప్రశాంతంగా, ఎలాంటి సమస్యలు లేకుండా జీవించేందుకు తప్పని సరిగా చట్టాలు తెలుసుకోవాలన్నారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసశర్మ, న్యాయవాది సుబ్బయ్య, సూపర్వైజర్లు లక్ష్మీదేవి, సుశీల, ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎన్ఎండీ ఫిరోజ్

విశాలాంధ్ర - నంద్యాల : నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఈ నెల 8న స్థానిక బొమ్మలసత్రం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయం నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్‌వలి, 36వ వార్డు టీడీపీ ఇంచార్జ్ మారుతిలతో కలిసి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ 4 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని, దాదాపు 338 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదేళ్లల్లో ఇవ్వాలనేదే టీడీపీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని, ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు.

సీఎం సహాయ నిధికి రు.50 లక్షల విరాళం

విశాలాంధ్ర - నంద్యాల : వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా పొదుపు లక్ష్మి మహిళలు ముందుకు వచ్చారని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటీనరీ హాలులో స్వర్ణాంధ్ర ఏ 2047 జిల్లా దార్శనిక పత్ర రూపకల్పనలో భాగంగా జిల్లాలోని పొదుపు లక్ష్మి మహిళలు రూ.50 లక్షలు జమ చేసి చేసిన మొత్తంలో మొదటి దఫా రూ.20 లక్షలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ద్వారా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారన్నారు. జిల్లాలోని అన్ని మండలాల పొదుపు లక్ష్మి మహిళలందరూ తమ వంతు వితరణగా రూ.50 లక్షల రూపాయల మొత్తాన్ని జమ చేశారన్నారు. మిగిలిన రూ.30 లక్షలను సీఎం సహాయ నిధికి అందజేస్తున్నారని కలెక్టర్ తెలి పారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులకు జిల్లా తరఫున దాతలు ముందుకు వచ్చి ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు ఇస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు దాతలు విరాళాలు ఇచ్చిన మొత్తాల కంటే పేదలైన పొదుపు లక్ష్మి మహిళలు మానవతా దృక్పథంతో తమవంతు వితరణను భారీగా సేకరించి జిల్లా తరఫున ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలను అందజేయడం హర్షనీయమని కలెక్టర్ తెలిపారు.

నాటు సార స్థావరాలపై విస్తృత దాడులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని షికారి పేట లోని నాటు సారా స్థావరాలపై జిల్లా పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో, క్యూఆర్టీ టీమ్‌లతో దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడు లలో 12 కేసులు నమోదు చేసి 143 లీటర్ల సారా, అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరి గింది. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ పట్టణంలో నాటు సారా అమ్మిన తయారు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలతోపాటు కేసులు నమోదు చేసి జైలు శిక్ష సైతం విధిం చడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టణంలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడినా, గొడవలు సృష్టించినా పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల అనుసరించి కఠిన చర్యలు ఉంటాయన్నారు. పట్ట ణంలో డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వాపై చర్యలు ఉంటాయని, వాహన దారులు ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలిపారురు. ఈ కార్య క్రమంలో నందికొట్కూరు పట్టణ పోలీస్ సిబ్బంది క్యూఆర్ టీవమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

బన్ని ఉత్సవం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

కలెక్టర్ పి.రంజిత్ బాష

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : ఈ నెల 12న జరుగబోయే దేవరగట్టు బన్ని ఉత్సవాన్ని ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని దేవాలయ కమిటీ సభ్యులను కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో దేవరగట్టు బన్ని ఉత్సవ ఏర్పాట్ల పై అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట, దేవరగట్టు గ్రామాల ప్రజలు బన్ని ఉత్స వాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా పండుగలాగా జరుపు కోవాలని సూచించారు.. ఎవరూ గాయపడడం కానీ, ఇబ్బంది పడడం కానీ జరగకుండా సంతోషకరమైన వాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలని నాలుగు గ్రామాల తరఫు నుంచి హాజరైన సభ్యులకు సూచించారు. ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం తరఫు నుంచి వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కమిటీ సభ్యుల కోరిక మేరకు సుమారు 2 లక్షల మంది ప్రజలకు త్రాగు నీరు అందించే విధంగా వాటర్ ప్యాకెట్ లను ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, ఉత్సవ పర్యవేక్షణకు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అయా శాఖల అధికారు లను ఆదేశించారు. బన్ని ఉత్సవాలపై డివిజనల్ స్థాయిలో కూడా సమీక్ష చేయాలని ఆదోని సబ్ కలెక్టర్‌కు సూచించారు. కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారు లను ఆదేశించారు. సత్వర వైద్య సేవలకై అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ కలిగిన 4 అంబులెన్సులు, టెంపరరీగా 20 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు తగినంత మంది వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. బన్ని ఉత్సవం రోజున మద్యం అమ్మ కాలు జరగరాదని పేర్కొన్నారు.

విండ్ పవర్ కంపెనీ కార్యాలయాలపై దాడులు దారుణం

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర, ఆస్పరి : రెన్యూ,గ్రీన్ ఇన్రా గాలిమర్ల కంపెనీల కార్యాలయాలపై దాడులు చేసిన ఎమ్మెల్యే తమ్ముడు, వారి అనుచరు లను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆలూరు, మొలగవల్లి, దేవనకొండ లో ఉన్న రెన్యూ విండ్ పవర్,గ్రీన్ ఇన్రా కంపెనీ కార్యాలయాలు (సబ్ స్టేషన్లు)లపై ఎమ్మెల్యే విరుపాక్షి తమ్ముడు, వారి అనుచరులు దాడి చేసి సిబ్బంది, కార్మికులను చితకబాది కంప్యూటర్లు, డిస్కులు, కుర్చీలు పగలగొట్టడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతం ఆలూరు నియోజకవర్గంలో ఉన్న కంపెనీలకు భరోసా కల్పించాల్సిన ఎమ్మెల్యేనే తన తమ్ముళ్లు అనుచరులతో దాడులకు తెగబడటం చూస్తుంటే కంచే చేను మేసినట్లు ఉందని అన్నారు. గుడ్ విల్ డబ్బులు ఇవ్వలేదనె ఉద్దేశంతో ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడం మంచిది కాదన్నారు. నూతన పరిశ్రమల ఏర్పాటు చేయడానికి పూనుకొని యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించాల్సింది పోయి, గాలిమర్ల కంపెనీలపై దాడులు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై నాన్ బైబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఘటనలు పునరావృతం కాకుండా ఉక్కు పాదం మోపాలని ఎస్పీని కోరారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, రైతు సంఘం మండల నాయకులు అంజనేయ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చిప్పగిరి ఎంపీడీఓగా అల్లాబకాష్

విశాలాంధ్ర–చిప్పగిరి: మండల అభివృద్ధి అధికారి గా శుక్రవారం అల్లా బకాష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. చిప్పగిరి మండల అభివృద్ధి అధికారి కొండయ్య పత్తికొండ నియోజక వర్గం మద్దికేర ఎంపీడీవోగా బదిలీ కావడంతో ఆలూరు ఎంపీడీవోగా విధులు నిర్వర్తి స్తున్న అల్లా బకాష్ ఇక్కడకు వచ్చారు. దీంతో పరిషత్ సూపర్డెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అల్లా బకాష్‌ను పంచాయతీ కార్యదర్శులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఇన్చార్జి ఆర్‌డిఓ బాలన్న, పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్, సిసింద్రీ, జయరాం నాయక్, నరేంద్ర పాల్గొన్నారు.

గాలిమరల కార్మికులకు అన్యాయం చేస్తే సహించం

విశాలాంధ్ర–ఆలూరు .. ఆలూరు నియోజకవర్గం పరిధిలోని మొలగవల్లి, జోహారాపురం, జిల్లేడు బుడకల గ్రామంలో విండ్ పవర్ ఆధ్వర్యంలో పని చేస్తున్న కార్మికులకు జీత భత్యాలలో కోతలు విధించకుండా పూర్తి వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యే సోదరుడు వెంకటేష్, వారి అనుచరులు చిన్న ఈరన్న, తిక్కన్న, లక్ష్మిరెడ్డి, గోవిందు, గాలిమరల సబ్ స్టేషన్ ముందు నిరసన చేపట్టారు. అయితే మొలగవల్లి, జోహారాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన గాలి మరల విద్యుత్ సబ్ స్టేషన్‌లలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ప్రతి కార్మికుడికి ఈ.ఎస్.ఐ, పి.యఫ్ సౌకర్యం కల్పిస్తూ, చేతికి రూ.22 వేల జీతం ఇవ్వాల్సి ఉండగా కొందరు టీడీపీ చోట నాయకులు కమిషన్లు తీసుకుంటూ, కార్మికుల పొట్టకొడుతూ కేవలం 7500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని. ఇది సరైనది కాదన్నారు. ప్రతి కార్మికులకు పూర్తి వేతనం ఇచ్చే వరకు మా పోరాటం కొనసాగిసామని తెలిపారు. కార్మికుల వేతనాలను ఇవ్వకుండా గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం అనుచరులు మింగుతున్నారని అందుకే కంపెనీపై చర్యలు తీసుకోవాలని వెళితే ఇష్టానుసారంగా మాట్లాడా రని అన్నారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని వైసిపి నాయకులు కోరారు.

తల్లికి వందనం పథకం తక్షణమే అమలు చేయాలి

సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి



విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తవుతున్న ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందని తక్షణమే తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి పిల్లల ఫీజులు చెల్లించే దానికోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సీపీఐ నగర కార్యదర్శ పీ.రామ కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ ఆధ్వర్యంలో నగరంలోని ప్రకాష్ నగర్ నందు నూతన శాఖ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం సీపీఐ నగర నాయకులు కుమార్‌రాజా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశా నికి సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి సి మహేష్ లు హాజరై మాట్లాడుతూ ప్రభు త్వానికి ఆదాయం వచ్చే మద్య పానం అమలు చేసే దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆగ మేఘాల మీద చర్యలు తీసు కున్నదన్నారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలు మాత్రం నిధులు లేవనే షాకు చూసి హామీలను అమలు చేయకుండా తప్పించుకునే దానికోసం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సీపీఐ చేసే పోరాటాలలో కలిసి రావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో ఖాదర్ బాషా, రమేష్, నజీమునిషా, బి.జయమ్మ, శాలిమా, ఆశాబి, మరో 20 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు.

గాలిమరల కంపెనీలపై దాడి కేసులో 23 మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర–ఆలూరు : ఆలూరు మండలం మొలగవల్లి గ్రామ గాలిమరల ఆఫీసులో పరికరాలు ధ్వంసం చేసిన కేసులో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రీ న్యూ, గ్రీన్ ఇన్రా విండ్ పవర్ కార్యాలయంపై దాడికి పాల్పడిన. వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి తమ్ముడుతో పాటు 23 మందిపై కేసు నమోదు చేశామన్నారు. ఆధిపత్య పోరులో భాగంగా ఈ దాడులు జరిగినట్లు తెలిపారు. గుమనూరు జయరాం సోదరులు నారాయణపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామన్నారు. నియోజకవర్గంలో అల్లర్లకు పాల్పడిన, రెచ్చగొట్టేటట్లు ప్రసంగాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సై వెంకట నరసింహులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే టిడిపి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర, తుగ్గలి : రైతులను అభివృద్ధి చేయడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు లు అన్నారు. శుక్రవారం మండలంలో ని తుగ్గలి, రాతన గ్రామాలలోనే నల్ల రేగడి పొలాల్లో రబీ శనగ పంట సాగుచేసే రైతులకు రాయితీ పై శనిగ విత్తనాలను ఎంపీపీ ఎర్ర నాగప్ప ,టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, టిడిపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాతన మనోహర్ చౌదరి, టిడిపి నాయకులు కృష్ణమూర్తి చౌదరి రాతన ఈరమ్మ, తుగ్గలి ఎంపిటిసి రాజు, వ్యవసాయ అధికారి పవన్ కుమార్‌లు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగ విత్తనాలు 25 శాతం రాయితీపై రైతులకు అందివ్వడం జరుగుతుందన్నారు.100 కేజీలు శనిగ విత్తనాలు రూ 9400 ఉండగా రాయితీ రూ.2350 (25 శాతం) ప్రభుత్వం కంపెనీకి తెలుస్తుందని తెలిపారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలి

విశాలాంధ్ర, ఆదోని రూరల్: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపుపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రెండు రోజుల ఉద్యమంలోనే స్టీల్ ప్లాంట్ యాజమాన్యం దిగివచ్చి 4200 మంది కాంట్రాక్టు కార్మికులను కొనసాగించేందుకు అంగీకరించడం జరిగిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసం ఎంతటి పోరాటానికైనా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలియజేశారు సమావేశంలో కాంగ్రెస్ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణ యువజన అధ్యక్షుడు వీరేష్, విద్యార్థి నాయకుడు శ్రీనిత్ పాల్గొన్నారు.

టెట్ పరీక్షకు 561 మంది హాజరు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయ ప్రవేశ పరీక్ష (టెట్) మొదటి సెక్షన్ 634గాను 561 మంది హాజరైనట్లు 73 ఆబ్సెంట్ అయినట్టు రెండవ సెక్షన్ 634గాను 552 హాజరైనట్లు 82మంది ఆబ్సెంట్ అయినట్టు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కే సామ్యూల్ తెలిపారు. మొత్తం 1268 మంది గాను 1113 హాజరైనట్లు వారు తెలిపారు 155 మంది ఆబ్సెంట్ అయినట్టు తెలియజేశారు.

పెద్దకడబూరు ఈఓఆర్డీగా జయరాముడు

విశాలాంధ్ర–పెద్దకడబూరు: పెద్దకడబూరు మండల ఈఓఆర్డిగా జయ రాముడు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. డోన్ మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డిగా పనిచేస్తున్న జయరాముడు సాధారణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండల ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనయే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు.

రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర–పెద్దకడబూరు : హెూటళ్ల యజమానులు రోడ్డుపై చెత్త చెదారాన్ని వేస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు హెచ్చరించారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్లపై పేరుకుపోయిన చెత్త చెదారాన్ని అలాగే పోలీసు స్టేషన్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే డ్రైనేజీ కాలువ పూడిక తీసి వేయించారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న హెూటళ్ల యజమానులు ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లే రహదారిపై చెత్త చెదారాన్ని వేయొద్దని పంచాయతీ అధికారులు ఎన్నిమార్లు చెప్పినా సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకొనేందుకు ప్రతి హెూటల్ యజమాని సామాజిక బాధ్యతగా తీసుకొని గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు.

టైం స్కేల్ వర్తింపచేయాలని ఆందోళన

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం లో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కాంట్రాక్టు నాన్ టీచింగ్ సిబ్బందికి తమకు టైం స్కేలు వర్తింపచేయాలని శుక్రవారం వైస్ ఛాన్సలర్ ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా బాధిత కాంట్రాక్టు నాన్ టీచింగ్ ఉద్యోగులు కృష్ణ వేణి,కిరణ్ మై,ఎలిశా,రాణి,బాబు లు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లో ఐదు ఏళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న వారందరికీ టైం స్కేల్ వర్తింపచేసి గత పది ఏళ్లుగా కాంట్రాక్టు నాన్ టీచింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న తమకు టైం స్కేలు వర్తింప చేయకుండా వివక్షకు గురిచేస్తున్నారు .తమకు మిగతా ఉద్యోగుల మాదిరిగా సమానంగా జీతభత్యాలు పెంచాలని అధికారులను విన్నవించుకున్న సమస్య పరిష్కారం చేయడం లేదని అన్నారు.

ఎంపీడీవోగా విశ్వమోహన్, ఈఓఆర్డీగా శ్రీహరి

విశాలాంధ్ర, తుగ్గలి : తుగ్గలి ఎంపీడీవోగా విశ్వమోహన్, తుగ్గలి యుఓ ఆర్‌డిగా శ్రీహరిలను ప్రభుత్వం నియమించింది. దీంతో వారు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా పనిచేస్తున్న సావిత్రి దొర్నిపాడు మండలానికి బదిలీపై వెళ్లడంతో, క్రిష్ణగిరి ఎంపీడీవో విశ్వమోహన్ తుగ్గలికి రావడం జరిగింది. అలాగే కొలిమిగుండ్లలో ఉన్న యుఓఆర్‌డి శ్రీహరి తుగ్గలికు బదిలీపై వచ్చారు.

ట్రాక్టర్ యజమానుల తీరుతో దెబ్బతింటున్న రోడ్డు



విశాలాంధ్ర, హెూళగుంద: హెూళగుంద వాల్మీకి సర్కిల్ నుండి మార్లమడికి వరకు ఐదు కోట్ల రూ.34 లక్షలతో నిర్మించిన కొత్త రోడ్డు నెల గడవక ముందే చెట్ల పెద్దపెద్ద కొయ్యలను, మద్దులను ట్రాక్టర్ ద్వారా రోడ్డుపై ఈడ్చుకో పోవడంతో రోడ్డు దెబ్బతింటున్నదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత కొత్త రోడ్డు వేయడంతో రాకపోకల సమస్య తీరిందని, అయితే కొందరు ట్రాక్టర్ యజమానులు మొద్దులను, చెట్ల కొమ్మలను, విద్యుత్ స్తంభాలను, నారుమడిలో పనులు చేసే వీలింగ్‌లతో రోడ్డుపై తిప్పడం వల్ల రోడ్డు కోసుకుపోతోందని అంటున్నారు. రోడ్డు నిర్మించా లంటూ ఎందరికో ప్రాధేయపడగా రోడ్డు నిర్మాణం జరిగిందని, ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీసీ రోడ్లు డ్రైనేజీ, భూమి పూజ

విశాలాంధ్ర –గోనెగండ్ల: స్థానిక మెట్టివీధిలో ఉపాధి నిధులతో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకుసర్పంచ్ పూజారి హైమవతి, మండల కన్వీనర్ నజీర్ సాహెబ్‌లు భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ పూజారి హైమవతి, టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్‌లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు గోనెగండ్ల గ్రామానికి రూ.47లక్షలు నిధులు, మండల వ్యాప్తంగా 2కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.తర్వలో మిగతా పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు . మండల టీడీపీ నాయకులు తిరుపతయ్య, బేతాళ బడేసా,ఎన్ వి రామాంజనేయులు, ఎన్ వి శ్రీధర్ నాయుడు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర–కల్లూరు: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే బాధ్యత వహించాల్సి వస్తుందని ఏమైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో తన కార్యాలయంలో సచివాలయ ఉద్యోగుల బదిలీల నియామక స్థానాలను కల్పించారు. వివిధ ప్రాంతాల నుండి బదిలీపై వచ్చిన సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. ఈఓఆర్డి నాగేష్ పాల్గొన్నారు.

మొండి బకాయి వసూలు చేయకపోతే పంచాయితీ కార్యాలయానికి తాళం వేస్తాం

విశాలాంధ, హెూళగుంద: హెూళగుంద పంచాయితీలో గతంలో జరిగిన బస్టాండ్ వాహనాల రుసుము వసూలి, వారపు సంతా మార్కెట్, ఇతర వేలం పాటల మొండి బకాయిలు అధికారులు వసూలు చేయకపోతే పంచాయతీ కార్యాలయానికి తాళం వేస్తామని సీనియర్ టిడిపి నాయకుడు గాలి వీరభద్ర గౌడ అల్టిమేటం ఇచ్చారు. సాయిబన్న దర్గా ఆవరణలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశం లో వీరభద్ర గౌడ మాట్లాడుతూ అధికారులు వైకాపా భ్రమలోనే ఉన్నారని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో నడిచేది రాష్ట్ర కూటమి వల్లేనని అందువల్ల అధికారులు కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా నడుచుకోవాలని లేకపోతే ఇబ్బందులు తప్పవని అన్నారు. మొండి బకాయిలను వసూలు చేస్తే సంత మార్కెట్లో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం కల్పించవచ్చని అయితే అధికారులు గతంలో వేలం పాట పాడిన వేలంపాటదారులకు వత్తాసు పలకడంలో మతలబ్ ఏమిటని ప్రశ్నించారు.

అక్కినేని కుటుంబానికి క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర, వెల్దుర్తి/జిల్లా పరిషత్ కర్నూల్ : మహెూన్నత వ్యక్తి అక్కినేని అక్కినేని కుటుంబం మీద నిరాయుధమైన వ్యాఖ్యలు చేసిన తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పాలని అలాంటి వ్యక్తిపై లేనిపోనివి మాట్లాడితే ఊరుకోమని అని అక్కినేని అభిమానుల సంఘం రాయలసీమ జిల్లాల కార్యదర్శి వెల్దుర్తి షేక్ ఉస్మాన్ భాష అన్నారు. శుక్రవారం ఆయన కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందే 1942 లో ధర్మపత్ని అనే సినిమా ద్వారా సినీ రంగ ప్రవేశం చేసిన అక్కినేని దాదాపు 255 సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించి పద్మశ్రీ, పద్మ భూషణ్,పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, లాంటి ప్రతిష్టాత్మక అవార్డులు పొంది తెలుగు సినిమా కీర్తిని సంపాదించి కళామతల్లి రుణం కూడా తీర్చు కున్నాడని గుర్తు చేశారు. ఆయన మీద నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోమని అన్నారు. అక్కినేని అభిమానుల సంఘం సభ్యులు ఈశ్వర్, మహేష్, యస్‌యం భాష, వెంకటేష్,చలపతి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దు



విశాలాంధ్ర – కర్నూలు సిటీ : క్షేత్ర స్థాయిలో చిన్నపాటి సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆనంద్ థియేటర్ సమీపంలోని హంద్రీ నది వంతెన, మద్దూర్ నగర్, గౌసియా కాంప్లెక్స్, లక్ష్మీ నగర్, డైమండ్ కాంప్లెక్స్, గ్రీన్ పార్క్ రోడ్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. హంద్రీ నది ఇంకా శుభ్రపరచాలని, మట్టి తొలగించాలని ఆదేశించారు. మద్దూర్ నగర్ పలు ప్రాంతాల్లో మురుగు కాల్వలపై ఆక్రమణలు వెంటనే తొల గించాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. మురుగు కాలు వలు ప్రవాహం ఆటంకాలు ఉన్నచోట అవసరమైన నిర్మాణాలు చేప ట్టాలని, అధ్వానంగా తయారైన రహదారులకు అవసరమైన నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ రమణమ్మ, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, డిఈ క్రిష్ణలత, ఏఈ భాను, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్, టీడీపీనాయకులు స్వామిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీఓగా రాణెమ్మ, ఈఓఆర్డీగా ఈశ్వరయ్య

విశాలాంధ్ర, సి.బెళగల్ : సి.బెళగల్ మండలం ఎంపీడీఓగా రాణెమ్మ, ఈఓ ఆర్డీగా ఈశ్వరయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతగా సేవలను అందిస్తామని అన్నారు. మండల అభివృద్ధి అధికారిగా పని చేస్తున్ఏసీ రాముడు కోడుమూరుకు బదిలీపై వెళ్లగా ఇక్కడినే ఈఓఆర్‌డిలగా పని చేస్తున్న సందీప్ నందవరం మండలానికి బదిలీపై వెళ్లారు. టీడీపీ పోలకల్ అమర్, సోమన్న అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుంటారు..

రాష్ట్ర మంత్రి టి.జి భరత్

విశాలాంధ్ర. బ్యూరో. కర్నూలు ప్రజలకు కష్టం వస్తే ముందుగా సహాయం చేసేందుకు ఆర్యవైశ్యులు వస్తారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. విజయవాడలోని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రలో అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో వరద బాధితుల సహా యార్థం నగదు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని వరద బాధితులకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేవకు మారుపేరు ఆర్యవై శ్యులన్నారు. నిరాశ్రయులైన 600 కుటుంబాలకు 5000 చొప్పున 30 లక్షల రూపాయలు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. తన తండ్రి టి.జి వెంకటేష్ ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉన్నారని.. తాను కూడా ఆయన బాటలోనే నడుస్తానని మంత్రి టి.జి భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆరవేటి నిర్మల, రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు కర్నూలుకు చెందిన అవోపా రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మలిపెద్ది నాగేశ్వరరావు, చలువాది మల్లికార్జున, శ్రీశైల సత్ర సముదాయం అధ్యక్ష కార్యదర్శులు దేవకి వెంకటేశ్వర్లు, ఇల్లూరు లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, ట్రెజరర్ శంకర్ నారాయణ గుప్తా, విజయవాడ అవోపా అధ్యక్ష కార్యదర్శులు చెంచయ్య, దారా సత్యనారాయణ, విజయవాడ మహిళా విభాగ్ సభ్యులు సరిత, జ్యోతి, రూపవాణి, దుర్గదేవి, గాదం శెట్టి సుజాత, ఆదిలక్ష్మి, మున్నలూరు రాధ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా వల్లెలాంభాదేవి

విశాలాంధ్ర : కోడుమూరు పట్టణ శివారులోని హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లెలాంభదేవి అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి మాత ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవ చేసి మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాత కర్నూలు డిపో ఆర్టీసీ కండక్టర్ మిరపకాయల నాగరాజు అన్న ప్రసాద వితరణ చేశారు.

మూడవరోజు దీక్షలో కల్లుకుంట గోవిందమ్మ

విశాలాంధ్ర ఎమ్మిగనూరు : కల్లుకుంట బీసీ కులస్తులు అందరూ ఐక్యమై నన్ను వివస్త్రను చేసి గ్రామ నడివీధులలో త్రిప్పుతూ, కరెంటు స్తంభానికి కట్టివేసి, శారీరకంగా కొడుతూ, అమానవీయంగా హింసించిన.. ఈ దాడి ఘటనలో అసలైన ముద్దాయిలను అరెస్టు చేయకుండా నేటికీ పోలీసు అధికారులు కేసును నిర్లక్ష్యం చేయడం చాలా దారుణమని గోవిందమ్మ మండిపడ్డారు. ఘటనకు కారకులైన నిందితులను రిమాండ్‌కు తరలించి, సెక్షన్స్ ఆల్టర్ చేసేంతవరకు దీక్ష విరమించబోనని అన్నారు. గోవిందమ్మకు వివిధ ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి.

సిపిఎస్ ఉద్యోగుల కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు రెండు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే.జనార్ధన, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు తాలూకా రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో తాలూకా కన్వీనర్ పి.అడివన్న అధ్యక్షతన జరిగిన తాలూకా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ 2019నకు సంబంధించిన రెండు డి.ఏ.లకు సంబంధించిన ఆరు కంతుల మొత్తాలు ఇంతవరకు రాష్ట్రంలోని రెండు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించ లేదని వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2022లో అమలు చేసిన 11వ పిఆర్సి కంటే ముందు అనగా 2020లో ఈ రెండు డి ఏలకు సంబంధించిన ఆరు కంతుల బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా ట్రెజరీలో సబ్మిట్ చేయడమైనదని అవి అప్రూవల్ అయ్యిందన్నారు. 2024 జనవరి నుండి రెండు డిఏలు ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభు త్వాలు ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని హితవు పలికారు

రాష్ట్ర పూర్వపు కార్యదర్శులు బసవరాజు, ప్రసన్నరాజు. రాష్ట్ర కౌన్సిలర్లు బాబయ్య, యల్లప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగభూషణం, నాగరాజు, రామ చంద్ర, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ చంద్రశేఖర్, ఈరన్న, ఈశ్వరప్ప, ఎమ్మిగనూరు మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్, శేఖర్. బి.శంకర్, రాముడు పాల్గొన్నారు.

మండల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

విశాలాంధ్ర క్రిష్ణగిరి : మండల అధికారులు విధుల పట్ల బాధ్యతగా పనిచేయాలని మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో మోహన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా అన్ని శాఖల అధికారులు మూడు నెలలకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల్లో విద్య, వైద్యం, ఉపాధి తదితర వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. మురుగునీరును ఎప్పుడు కప్పుడు తొలగించి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. త్రాగునీరు ట్యాంకులను శుభ్రపరచాలి. గ్రామాల్లో ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కేఈ సుభాషిని మాట్లాడుతూ మండల అధికారులు కొంతమంది అధికారులు సమావేశమునకు హాజరు కాలేదు గైరాజరైన అధికారులపై నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏవో రామస్వామి, పంచాయతీరాజ్ అధికారి జాకీర్ హుస్సేన్, ఏపీవో నాగసులోచన, ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో మోహన్ కుమార్ :

బండి ఆత్మకూరు మండలంలో పనిచేస్తున్న ఎంపీడీవో మోహన్ కుమార్ బదిలీలో భాగంగా క్రిష్ణగిరి ఎంపీడీవోగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో విశ్వమోహన్ తుగ్గిలికి బదిలీనట్లు ఆయన తెలిపారు.

ఎట్టకేలకు కిలాడీ దొంగల పట్టివేత

– భారీగా నగలు, నగదు జప్తు, మోటార్ సైకిల్లు స్వాధీనం

విశాలాంధ్ర. సి.బెళగల్ గత కొంతకాలంగా పోలీసుల కళ్ళు కప్పి గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను బెళగల్ పోలీసులు శుక్రవారం ఎట్టకేలకు పట్టుకున్నారు. ఏకంగా పది ఇళ్లలో ఆరు ఊర్లల్లో ఏడాది పాటు తరచూ దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా, కళ్లుగప్పి జనాల్లో యదేచ్చగా తిరుగుతున్న ముగ్గురు కిలాడీ దొంగలను ఎట్టకేలకు బెళగల్ ఎస్సై ఎం తిమ్మారెడ్డి చాకచక్యంగా తన సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టుకున్నారు. మండలంలోని కంభదహాల్, కొండాపురం,మారందొడ్డి, తిమ్మందొడ్డి గ్రామాల్లోనే కాకుండా గూడూరు మండలంలో అలాగే కోడుమూరు మండలం పులకుర్తిలో ఇళ్ల దొంగ తనాలు రంగాపురంలో విద్యుత్ మోటార్ వంటివి చోరీ చేశారు. విలువైన ఆభరణాలు, నగదు వంటివి ఎత్తుకెళ్లగా ఏడాది పాటు పోలీసులకు సవాలుగా మారారు. ఎట్టకేలకు బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి సవాలుగా తీసుకొని తన సిబ్బంది సాయంతో గూడూరు పట్టణానికి చెందిన ఏళ్ల కుక్కల రామాంజినేయులు, బెళగల్ మండలం మారందొడ్డికి చెందిన ఏళ్ల బోయ శ్రీనివాసులు, కోడుమూరు మండలం పూలకుర్తికి చెందిన ఏళ్ల బోయ వెణు గోపాల్‌లను వారు నడుపుతున్న రెండు పల్సర్, ఒక షైన్ బైకులను శుక్రవారం బెళగల్‌లోని కోటారు మిట్ట వద్ద అదుపులోకి తీసుకున్నారు. 4లక్షల డెబ్బై ఐదు వేల విలువైన వెండి, బంగారు ఆభరణాలను, లక్ష ఇరవై ఐదు వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 5, అక్టోబరు 2024

ఆపదలో ఉన్న వారికి,చికిత్స పొందుతున్న వారికి పెన్షన్ అందించడం సంతోషం

కలెక్టర్ పి.రంజిత్ బాష

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆపదలో ఉన్న వారికి, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి దగ్గరికి వెళ్లి సకాలంలో పెన్షన్ అందించడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పెన్షన్ పంపిణీ అధికారులకు అభినందనలు తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సేవా తత్పరత, మానవతా దృక్పథంతో అవసరం లో ఉన్న వారికి పెన్షన్ లను పంపిణీ చేసిన 15 మంది పెన్షన్ పంపిణీ అధికారులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో మన జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, అందరి కృషి,సహకారం వల్లే ఇది సాధ్యమైందని, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది, పెన్షన్ పంపిణీ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియను ఉ.6.గంటలకే పెన్షన్ ప్రారంభించి, మూడు రోజుల్లో దాదాపు అందరికీ పెన్షన్ అందించారని కలెక్టర్ అభినందించారు.ఇబ్బందుల్లో ఉండి స్వంత గ్రామాలకు రాలేని పరిస్థితిలో ఉన్న వారికి, అనారోగ్య కారణాల వల్ల వివిధ ప్రాంతాల్లో వైద్య చికిత్స పొందుతున్న వారి దగ్గరకే వెళ్లి సేవా తత్పరత, మానవతా దృక్పథంతో రవాణా ఖర్చులు పెట్టుకుని వారి దగ్గరికి వెళ్లి పెన్షన్ అందించడం చాలా గొప్ప తనమని కలెక్టర్ ప్రశంసించారు. మందులు అవసరమైన సమయంలో పేదవారికి మీరు ఈ విధంగా చేసిన సహాయం వారికి ఎంతగానో ఉపకరిస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.20, 30 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఎంతమందికి సహాయం చేశామన్నదే ముఖ్యమని కలెక్టర్ ఆర్ద్రతా భావంతో పేర్కొన్నారు.. ఇలాగే పేద ప్రజలకు సహాయం చేస్తూ ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అనంతరం 15 మంది పెన్షన్ పంపిణీ అధికారులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో ప్రథమ స్థానం లో చేరేలా కృషి చేసిన డిఆర్డిఎ పిడి సలీం బాషాను కలెక్టర్ సత్కరించారు. ఈసమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సారాబట్టీలు

- ఏరులై పారుతున్న... మద్యం
- గ్రామాల్లో వెలసిన సారా దుకాణాలు
- మద్యం మత్తులో బుగ్గి పాలవుతున్న యువత
- మామూళ్ల మత్తులో అబ్కారి శాఖ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర- కల్లూరు: గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా ఏరులై పారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడ అనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మండల పరిధిలోని కొల్లంపల్లి తండా, ఓబులాపురం తండా, ఎర్రకత్వ, యాపర్ల పాడు, బైరాపురం తదితర గ్రామాలలో సారాబట్టీలను స్వేచ్ఛగా నిర్వహిస్తూ ఇతర గ్రామాలకు ద్విచక్ర వాహనాలు ఆటోలలో సారా సరఫరా చేసి గ్రామాల్లో సారావిక్రయ కేంద్రాలను విచ్చలవిడిగా నెలకొల్పి మూడు పూలరకాయలుగా జోరుగా వ్యాపారం కొనసాగించడంతో గ్రామాలలోని డ్రైనేజీ కాలువల్లో బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ చూసినా సారా ప్యాకెట్లు కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. సారా ప్యాకెట్లు చౌకగా దొరుకుతుండడంతో అనేక మంది యువత మద్యం కు బానిసై సారాను నిత్యం తాగుతూ తాగిన మైకంలో ఏం చేస్తున్నారో ఎటు వెళ్తున్నారో అని సోదీనం లేకుండా వీధులలో ఎప్పుడుపడితే అప్పుడు సమయపాలన లేకుండా సంచరించడంతో మహిళలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నివసించే పరిస్థితులు నెలకొన్నాయి. గుడి, బడి అని తేడా లేకుండా సారావిక్రతలు స్వేచ్ఛగా వ్యాపారం చేస్తున్న వాటిని నివారించాల్సిన అబ్కారి అధికారి శాఖ అధికారులు చుట్టపు చూపులా వచ్చి వెళ్లడం తప్ప పట్టించుకోవడంలేదనె గుసగుసలు వినిపిస్తున్నాయి. మద్యం వ్యాపారుల నుండి మామూలు పుచ్చుకొని ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు చెవిటోని ముందు శంఖం ఊదినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసిన సాధారణ ప్రజలపై మద్యం వ్యాపారులకు సమాచారం ఇచ్చి అధికారులు ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొల్పి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు గ్రామీణ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. లక్షల లక్షలు జీతాలు తీసుకొని మద్యంపై ఉక్కు పాదం మోపాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడంతో మద్యం వ్యాపారులు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.మరోపక్క మద్యం షాపులను టెండర్ వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్యం ను నిలిపివేయడంతో సారాకు డిమాండ్ పెరిగి మద్యం బాబులు బార్లు తీరుతున్నారు. ఏ గ్రామంలో చూసినా సారా విక్రయాలు జోరుగా సాగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగిన మైకంలో అనేకమంది యువత మృత్యువాత పడటంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఆయా గ్రామాలలోని పెద్దలు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సారా వ్యాపారంపై ప్రత్యేక చొరవ తీసుకొని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

గుంతకల్లో జీ తెలుగు తారల సందడి

విశాలాంధ్ర-కర్నూలు : అశేషప్రేక్షకాదరణతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్, ప్రత్యేక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. రెట్టింపు వినోదాన్ని ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా గుంతకల్ వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. జీ తెలుగు సీరియల్స్ ముక్కుపుడక, జగద్ధాత్రి, సూర్యకాంతం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళనకార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య కోలాహలంగా జరిగిన కార్యక్రమం 'ముక్కుపుడక మహారాణి , మెగా జగద్ధాత్రి' ఈ ఆదివారం, అక్టోబర్ 06న మధ్యాహ్నం 1:30 గంటలకు మీ జీ తెలుగులో చూడండి.

బదిలీ వెళ్తున్న ప్రభుత్వ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర ఆత్మకూర్ రూరల్ : ఆత్మకూరు పట్టణం ఎంపీడీవో ఆఫీస్ బదిలీపై ఎంపీడీవో మోహన్ కుమార్ .ఏ.ఇ.ఓ. జి. మోహన్‌కుమార్ కర్నూల్ ఎంపీవోగా బదిలీ వెళుతున్న అధికారులను ఆత్మకూర్ జోనల్ వ్యాయామ ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి బదిలీ అయిన సందర్భంగా అధికారులకు శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ జోనల్ వ్యాయామ ఉపాధ్యా యులు. ఫిజికల్ డైరెక్టర్ చెన్నమ్మ. ఫిజికల్ డైరెక్టర్ దేవనంద్. ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్ . పిడి సుదర్శన్ పాల్గొని ప్రభుత్వ అధికారులను ఘనంగా సత్కరించారు.

కాటేపోగు సూర్య అవినాష్ పుట్టినరోజు వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని ఆత్మకూరు రోడ్డు కేవీఆ ర్ గార్డెన్ లో జెరిగిన కాటేపోగు నాగసురేష్ అనూష గార్ల సూర్యఅవినాష్ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా నందికొట్కూరు మున్సిపల్ వైస్-చైర్మన్ మొల్ల రబ్బాని పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో 5వ వార్డ్ ఇంచార్జ్ సన అబ్దుల్లా,13వ వార్డ్ ఇంచార్జ్ రమేష్,15వ వార్డ్ ఇంచార్జ్ బ్రహ్మయ్య, టీడీపీ సోషల్ మీడియా ప్రతినిధి పసుల శ్రీనివాసులు నాయుడు తదిరులు పాల్గొన్నారు.

శనగలో గిరిజన ఉప ప్రణాళిక ప్రథమ శ్రేణి ప్రదర్శన శిక్షణ

విశాలాంధ్ర. నందికొట్కూరు : అఖిలభారత శనగ సమన్వయ పథకం,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన నంద్యాల వారు మండల పరిధిలోని కోళ్ల బాపురం గిరిజన రైతులకు, నందికొట్కూరు అగ్రికల్చర్ ఆత్మ మీటింగ్ హాల్ నందు శుక్రవారం శనగ ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శనగ శాస్త్రవేత్తలైన డాక్టర్ ఏ.రామకృష్ణారావు హాజరు కావడం జరిగింది , ఈ సందర్భంగా ఆయన రైతులకు గిరిజన ఉప ప్రణాళిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ, శనగ పంటను ఆశించే పురుగుల యాజమాన్యాన్ని ప్రదర్శన క్షేత్రాల నిర్వహణ గురించి వివరించారు. డాక్టర్ ఎస్. నీలిమ ప్రధాన శాస్త్రవేత్త ఈ ప్రదర్శన క్షేత్రాలకు పంపిణీ చేసిన నంద్యాల గ్రామ్ 857 రకము విశిష్టతను రైతులకు వివరించారు. డాక్టర్ బి హెచ్ చైతన్య తెగుళ్ళ విభాగం, రైతులకు సెనగ పంటను ఆశించే తెగుళ్ల యజమాన్యంలో విత్తన శుద్ధి మరియు పేడలో రుద్ది చేసిన ట్రైకోడెర్మా, విరిడి వినియోగం యొక్క ప్రాముఖ్యతని తెలియజేశారు. ఈ ప్రదర్శన క్షేత్రాలకు ఎంపిక చేయబడిన రైతులకు" నంద్యాల గ్రామ్ -857" రకం శనగ విత్తనం 40 ర్ జి, ఒక లీటర్ వేప నూనె, 50 మిల్లి కరోజిన్, 500 మిల్లి, హెక్సా కునాజిల్, మరియు1, తార్ పాలిన్ పట్టా , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల వారు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోళ్ల బాపురం రైతులు మరియు రైతు సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

10వ తేది నాటికి జిల్లాలోని కరువు మండలాల ప్రతిపాదనలను పంపండి

రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి.సిసోడియా

విశాలాంధ్ర. బ్యూరో, కర్నూలు :- ఈనెల 10వ తారీఖు నాటికి జిల్లాలోని కరువు మండలాల ప్రతిపాదనలను పంపించాలని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి.సిసోడియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ కార్యాలయం నుండి అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి.సిసోడియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలోని కరువు మండలాలకు సంబంధించిన ప్రతిపాదనలను పంపించాలన్నారు. కరువు మండలాల నిర్ధారణ కొరకు మేము పంపించేటువంటి 6 ఇండికేటర్స్ ద్వారా ఎంపిక చేయాలన్నారు. అందులో జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు, ఎంత తక్కువ వర్షపాతం నమోదైన వివరాలను, వ్యవసాయపరంగా గతంలో ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు ఇప్పుడు ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని విషయాన్ని, జిల్లాలో నీటిపారుదల శాఖ ద్వారా ఎంత విస్తీర్ణం భూమికి నీటిని అందిస్తున్నారనే విషయంపై నీటిపారుదల నివేదికను కూడా సమర్పించాలన్నారు. శాటిలైట్ ద్వారా నమోదైన పంట వివరాలను ఈనెల 7 వ తారీఖు లోపల పంపడం జరుగుతుందని దాని ప్రకారం ఈ నెల 10వ తారీఖు లోపల కరువు మండలాల గుర్తింపు ప్రతిపాదనలను సమర్పించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా పరిషత్ సీఈవో నాసారారెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిజాస్టర్స్ మేనేజ్మెంట్ అధికారి అనుపమ, వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, డ్వామా, హార్టికల్చర్ ,తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణరంగ కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకోవాలి

- అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విద్యావతమ్మ

విశాలాంధ్ర - నంద్యాల : నిర్మాణరంగ కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకొని మీ భవిష్యత్తును సురక్షితం చేసుకోండని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విద్యావతమ్మ పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం నబీనగర్ నందు ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ గురువయ్య,ట్రెజరర్ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన లేబర్ కార్డు డ్రైవ్ లో ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వై. విద్యావతమ్మ, జూనియర్ అసిస్టెంట్ మన్సూర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ సమావేశంలో సుమారు 50 మంది ప్లంబర్‌లు పాల్గొన్నారని, ఇంతవరకు 350 మంది ప్లంబర్‌లు కార్డు తీసుకున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విద్యాలతమ్మ మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో 18 నుండి 60 సంవత్సరాలు కలిగిన లబ్ధిదారులు చేరవచ్చని, ఫామ్ 27, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తదితర పత్రాలు అందజేయాలని కోరారు. ఈ పథకం ద్వారా లభించే సంక్షేమ పథకాల గురించి ఆమె క్లుప్తంగా వివరించారు. భవన నిర్మాణ కార్మికులందరూ ఇలాగే చొరవ తీసుకొని తమ కార్డులు పొంది తమ భవిష్యత్తును పదిలం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు, కరీముల్లా, మాబాషా, ఫక్రుద్దీన్, ఫరూక్, జావిద్, సర్దార్, మన్సూర్ బాషా, భూపాల్, రవి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుకను పకడ్బందీగా అమలు చేయాలి

విశాలాంధ్ర-వెలుగోడు: వెలుగోడు మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఉచిత ఇసుక పంపిణీ పగడ్బందీగా అమలు చేయాలని శుక్రవారం ధర్నా చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ బూరుగయ్యకు అందజేశారు. సిపిఎం పార్టీ మండల నాయకులు మహమ్మద్ రఫీ, సిఐటియు మండల అధ్యక్షుడు నాగ మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న ఉచిత ఇసుక అమలు చేయడం లేదన్నారు. ఉచిత ఇసుక రవాణా అమలు కానందున భవాని నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లిపోతున్నారని, గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు అధిక ధరలకు ఇసుకను కొనలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు ఇసుక దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటయ్య, రామకృష్ణ, జి.భాష, రహంతుల్లా, ఎర్రభాష, కిషోర్, కరిముల్లా, కృష్ణ, నాగమోహన్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు..

విశాలాంధ్ర-వెల్దుర్తి : చెరుకుల పాడు రోడ్డు మార్గంలో పెద్దమ్మ గుడి సమీపంలో టైలర్ ఈదురు భాష టైలరింగ్ పని ముగించుకుని వెల్దుర్తి మండలం సొంత గ్రామమైన కొసన పల్లెకు బయలుచేరి వెళ్తున్న సమయంలో బైకుకు కుక్క అడ్డం రావడంతో బైక్ అదుపు తప్పి ఈదురు భాషకు తీవ్ర గాయాలైనట్లు మరో బైక్ పై వెళుతున్న వ్యక్తులు తెలిపారు. వెంటనే ఆ వ్యక్తులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో పైలెట్ ఉస్మాన్ భాష 108 సిబ్బంది కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

అధ్వాన్నంగా ఉన్న రోడ్డు..

.. పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుంద వయ చిన్న హ్యట, ఎల్లార్తి, ఆలూరుకు వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిం చారు. భారీ వర్షానికి రోడ్డు గుంతల గుంతలుగా మారిందని గుంతల్లో వర్షం నీరు నిలబడడం వల్ల రోడ్డు ఎక్కడుందో గుర్తుపట్టలేక పోతున్నామనీ అన్నారు. విపరీతంగా గుంతలు ఉండడం వల్ల కొన్ని సందర్భాల్లో వాహనాలు కిందపడి ఎందరో గాయాల పాలయ్యారని విద్యావంత యువకులు పేర్కొన్నారు. రోజు వందలాది వాహనాలు రోడ్డుపై తిరుగుతున్నాయని రోడ్డు అధ్వానంగా ఉండడం వల్ల సరైన సమయానికి గ్రామాలకు చేరుకోలేకపోతున్నామని ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. రోడ్డు మరమ్మతు చేయాలంటూ సంబంధిత అధికారు లకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. మాల మల్లేశ్వర స్వామి, ఎల్లార్తి దుర్గాలకు భక్తులు గోతుకురోట్లపైనే ప్రయాణిస్తున్నారు కొత్త రోడ్డు నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని సకాలంలో గ్రామాలకు చేరుకుంటామని ప్రజలు తెలిపారు. రోడ్డు అధ్వానంగా ఉండడం వల్ల వాహనాలు పరికరాలు ఊడిపోయి ఆర్థికంగా నష్టపోతున్నామని వాహనాల యజమానులు పేర్కొన్నారు. రోడ్డుపై నడవడం వల్ల ఒళ్లంతా నొప్పిగా ఉంటుందని ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రజలు స్పష్టం చేశారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం గతుకు రోడ్లపై ప్రయాణించి విద్యాభ్యాసం చేస్తున్నారు. గర్భిణీ స్త్రీలు వైద్య చికిత్స కోసం వెళ్లాలంటే గగనంగా ఉన్నదని మహిళా సంఘాలు నాయకులు తెలిపారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వెంటనే కొత్త రోడ్డు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేశారు

ఇరుకు గదిలో కొనసాగుతున్న పశువుల ఆసుపత్రి

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుంద మండల పశువుల ఆసుపత్రికి పక్కా భవనం లేక డాక్టర్లు, సిబ్బంది, పశువుల యజమానులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో పంచాయతీ కార్యాలయంలోనే పశువుల ఆసుపత్రి ఉండేదని అక్కడికి వెళ్లి పశువులకు వైద్య చికిత్స అందించే వారిని ప్రజలు తెలిపారు. అయితే పంచాయతీ కార్యాలయం నిర్మాణం నేపంతో ఆసుపత్రికి దూరంగా నెట్టడంతో ప్రస్తుతం పాతశాలలో కొనసాగుతుందని అన్నారు. ఇరుకు గదిలో పశువుల ఆసుపత్రి కొనసాగుతుంది పశుపశువైద్యాధికారి తో పాటు వైద్య సిబ్బంది స్థలం లేక సక్రమంగ కూర్చోలేకపోతున్నారు. అలాగే పశువుల వైద్య చికిత్స కోసం వచ్చిన మందులను నిల్వ ఉంచుకోవాలన్న కష్టంగా ఉన్నదని ప్రజలు తెలిపారు. పశువులకు బయట వైద్య చికిత్స చేస్తున్నారని ఏదైనా సభలు, సమావేశాలు జరగాలన్న ఇరుకు గదిలో ఎలా కూర్చోవాలని ప్రజలు ప్రశ్నించారు. పశువులకు వైద్య చికిత్స అందించడానికి పక్కా భవనం కొత్తగా నిర్మిస్తే అన్ని కష్టాలు తీరుతాయని ప్రజలు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు పశువుల ఆసుపత్రి దూరంగా ఉండటం వల్ల ప్రజలు గ్రామాల్లో ఉన్న నాటు వైద్యులకే వైద్య చికిత్సలు అందించి తీవ్రంగా నష్టపోతున్నారు. పశువైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పశువుల ఆసుపత్రి ఇరుకుగా ఉండడం వాస్తవమైనది కొత్త గ పశువులఆసుపత్రి నిర్మాణానికి జిల్లా ఉన్నతఅధికారుల దృష్టికి తీసుకువెళ్లాన ని అలాగే పశు వుల ఆసుపత్రికి ఇతర చోటికి తరలించడానికి ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు

ఎంపీడీఓకు సన్మానం

విశాలాంధ్ర తుగ్గలి: తుగ్గలి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి సావిత్రి బదిలీపై వెళుతుండడంతో ఆమెను కార్యాలయ సిబ్బందితో పాటు ఎంపీపీ శుక్రవారం సాయంకాలం ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ ఎర్రనాగప్ప మాట్లాడుతూ మండలంలో సంవత్సరం పాటు ఎంపీడీవో గా విధులు నిర్వహించి ప్రజలచే మన్ననలు పొందిన సావిత్రి మేడం బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. కాకపోతే అధికారులకు బదిలీలు సర్వసాధారణమని ఎంపీడీవో సావిత్రి ఎక్కడ విధులు నిర్వహించినా మండల అభివృద్ధికి తోడ్పడుతూ అక్కడ ప్రజలతో కూడా మంచిగా మెలగాలని అన్నారు. ఎంపీపీతో పాటు సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపి నాయకులు ఎంపీడీవోని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

నెమలిపించాలతో దర్శనమిచ్చిన మహాయోగి లక్ష్మమ్మ అవ్వ

విశాలాంధ్ర-ఆదోని : దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీ మాత మహాయోగి లక్ష్మమ్మ అవ్వ విగ్రహాన్ని శుక్రవారం నెమలిపించాలతో అలంకారం చేసినట్లు ఆలయ ధర్మకర్తలు రాచోటి రామయ్య, రాచోటి సుబ్బయ్య తెలిపారు. దసరా నవరాత్రుల భాగంగా ప్రతిరోజు శ్రీ మహాయోగి లక్ష్మమ్మను అలంకారాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తాదులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఆహార పోషక ఆహార భద్రత పథకంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ ఆహార, పోషకాహార భద్రతా పథకం కింద.. ఈ రోజు.. నూనె గింజల అభివృద్ధి డైరెక్టరేట్, శాఖ నుండి గణేష్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్, శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో కంది పంట క్షేత్ర ప్రదర్శనను సందర్శించడం జరిగింది. మధ్యాహ్నం ఉయ్యాలవాడ గ్రామం, ఓర్వకల్ మండలంలో ఆముదం పంట క్షేత్ర ప్రదర్శనను సందర్శించారు. రైతులతో ముఖా ముఖి చర్చించి వారికి యాప్ మీద పొలం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తసుజాతమ్మ, ఆత్మ డిపిడి శ్రీలత, అల్లిపీరా, సాంకేతిక వ్యవసాయ అధికారి, శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు మండల వ్యవసాయ అధికారి, సుధాకర్ ఓర్వకల్ మండల వ్యవసాయ అధికారి, మధుమతి, వ్యవసాయ అధికారి, ఆత్మ, మరియు 2 మండలాల వీ.ఏ.ఏ, వి.హెచ్.ఏ లు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి రు.50 లక్షల విరాళం

విశాలాంధ్ర - నంద్యాల : వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరద బాధితు లను ఆదుకునేందుకు జిల్లా పొదుపు లక్ష్మి మహిళలు ముం దుకు వచ్చారని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటీ నరీ హాలులో స్వర్ణాంధ్ర ఏ 2047 జిల్లా దార్శినిక పత్ర రూపకల్పనలో భాగంగా జిల్లాలోని పొదుపు లక్ష్మి మహిళలు రూ.50 లక్షలు జమ చేసి చేసిన మొత్తంలో మొదటి దఫా రూ.20 లక్షలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ద్వారా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారన్నారు. జిల్లా లోని అన్ని మండలాల పొదుపు లక్ష్మి మహిళలందరూ తమ వంతు వితరణగా రూ.50 లక్షల రూపాయల మొత్తాన్ని జమ చేశారన్నారు. మిగిలిన రూ.30 లక్షలను సీఎం సహాయ నిధికి అందజేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు దాతలు విరాళాలు ఇచ్చిన మొత్తాల కంటే పేదలైన పొదుపు లక్ష్మి మహిళలు మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలను అందజేయడం హర్షనీయమని తెలిపారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - నంద్యాల : నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఈ నెల 8న స్థానిక బొమ్మలసత్రం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండీ ఫిరోజ్ తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయం నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్‌వలి, 36వ వార్డు టీడీపీ ఇంచార్జ్ మారుతిలతో కలిసి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు. 4 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని,338 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు.